పార్కుల సుందరీకరణకు చర్యలు

- ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తాం
- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

కవాడిగూడ: ముషీరాబాద్ నియోజకవర్గంలోని పార్కులను సుందరీకరణ, కనీస సౌకర్యాలతో పాటు ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ముఠాగోపాల్ తెలిపారు. బుధవారం కవాడిగూడ డివిజన్‌లోని దోమలగూడ ఈసేవా వద్ద ఉన్న పార్కులో రూ. 40 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు, కవాడిగూడ మసీదు గల్లీలో రూ. 6 లక్షలతో నూతనంగా నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ జి. రచన శ్రీతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దోమలగూడ ఈసేవా పార్కులో అన్ని సౌకర్యాలు, పాత్‌వే, ప్రహరీ, ఓపెన్‌జిమ్, గ్రీనరీ వంటి సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు. కవాడిగూడ మసీదు గల్లీలో అనేక రోజులుగా రోడ్డు కోసం ఇబ్బంది పడుతున్న స్థానికుల విజ్ఞప్తి మేరకు నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, పరిమళ్‌కుమార్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు వల్లాల శ్యామ్‌యాదవ్, ఎన్.డి.సాయికృష్ణ, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మహేందర్‌బాబు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్


బాపునగర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ముఠాగోపాల్

చిక్కడపల్లి: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిరించడంతో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ బానేనగర్‌లో రూ. 5.5లక్షల వ్యయంతో మంచినీటి పైప్‌లైన్, ఎల్లయ్య బస్తీలో రూ. 2 లక్షల వ్యయంతో నూతన సీవరేజీ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు, కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ మాట్లాడుతూ... డివిజన్‌లో మంచినీటి, సీవరేజ్ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, వాటర్ వర్క్ మేనేజర్ కృష్ణమోహన్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్ ముఠా నరేశ్, ముచ్చకుర్తి ప్రభాకర్, శ్రీనివాస్‌గుప్తా, పున్న సత్యనారాయణ, పాసంరవి, కిరణ్, శ్రీకాంత్, చాణిక్యరెడ్డి, అశోక్, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, రత్నసాయిచంద్, శ్రీకాంత్, ఉమేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ పద్యకవి మధునాపంతుల


నివాళులర్పిస్తున్న శ్రీధర్, జనార్దనమూర్తి

చిక్కడపల్లి: మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి సంప్రదాయ పద్యకవి అని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ అన్నారు. త్యాగరాయ గానసభలో బుధవారం శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా తెలుగు సాహిత్య నిర్మాత మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి సంస్మరణసభ అధ్యక్షుడు కళాజనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ... తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా అచ్చ తెలుగు సాహిత్యంలో పెరెన్నికగన్న కవులలో ప్రముఖుడు మధునాపంతుల అన్నారు. ఆధునిక సంప్రదాయ పద్యకవులలో ప్రతిభ అభ్యాసం, ఉత్పత్తి సమపాళ్లలో సముపార్జించిన మహాకవి ఆయన అన్నారు. ఆయన రచించిన ఆంధ్రపురాణం కవ్యంలో విశ్వనాథవారి కవితాధార, కరుణశ్రీ వంటి కవుల శైలి లాలిత్యం కనిపిస్తాయన్నారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, సంఘసేవకులు ఆత్మీయ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు కృషి


విద్యార్థులతో డాక్టర్ కె.లక్ష్మణ్, పావని

చిక్కడపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులను కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ అన్నారు. బుధవారం బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ చొరవతో సీఎస్ఆర్ నిధులతో జవహర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన ఆర్‌ఓ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించడంతో పాటు ఫర్నీచర్ ఇతర సామగ్రిని అందజేశారు. కారక్రమంలో కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్, పాఠశాల హెచ్‌ఎం స్వర్ణలత, బీజేపీ నేతలు ఎ.వినయ్‌కుమార్, రత్నసాయిచంద్, శ్రీకాంత్, నవీన్‌కుమార్, శ్రీనివాస్, అరుణ్‌కుమార్, జ్ఞానేశ్వర్, నీరజ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు మరిన్ని అవసరం



చిక్కడపల్లి: ఎండలు మండుతుండటంతో బాటసారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు మరిన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి గుండు జగదీష్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ నేతలు జయేందర్‌బాబు, గుర్రం శంకర్, అభిషేక్ కెనడీ, బాజ్జీ, సురేష్‌యాదవ్, సురేందర్, శీలం సత్యనారాయణ, జానకిసుధాకర్, మారిశెట్టి నర్సింగరావు, సురేష్‌యాదవ్, నర్మెట్ట మల్లేష్ పాల్గొన్నారు.

గృహ కార్మికుల చట్టాన్ని వెంటనే తీసుకురావాలి

జస్టిస్ చంద్రకుమార్



మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: గృహ కార్మికుల చట్టాన్ని వెంటనే తీసుకువచ్చి వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేయాలని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మౌంట్ ఫోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్, గృహ కార్మికుల యూనియన్ తెలంగాణ, హైదరాబాద్ గార్బేజ్ కలెక్టర్స్ కలెక్టివ్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ... గృహ కార్మికులతో పాటు చెత్త కార్మికులను కూడా ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. ఈ కార్మికులను ఏ కార్మిక సంఘాలు కూడా గుర్తించకపోవడం బాధాకరమన్నారు. వీరి సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. పీవోడబ్ల్యు జాతీయ కన్వీనర్ పి.సంధ్య మాట్లాడుతూ గృహ, చెత్త కార్మికులకు సామాజిక, రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. ప్రొఫెసర్ కోదండరామ్, సామాజికవేత సజయ, ఖలీదా పర్వీన్, డాక్టర్ వనమాల, బిస కిరణ్, వర్గీస్ తెక్కనాథ్, గృహ కార్మికుల యూనియన్ అధ్యక్షులు మంజులా, సిస్టర్ లూర్థిమేరీ తదితరులు పాల్గొన్నారు.

బూర్గులకు నివాళి

లిబర్టీ: రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుకు పలువురు నివాళులు అర్పించారు. బూర్గుల రామకృష్ణారావు జయంతి సందర్భంగా లిబర్టీ కూడలి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. బూర్గుల రామకృష్ణారావు కుటుంబ సభ్యులు, మాల మహానాడు ప్రధాన కార్యదర్శి వెన్న సదానంద తదితరులు పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. స్వాతంత్ర సమర యోధుడిగా తెలంగాణ స్టేట్ ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణారావు అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.

రోడ్డుకు మోక్షమెప్పుడో ?

- రత్నానగర్ బస్తీలో అధ్వానంగా రోడ్లు
- నిధులు మంజూరు చేసినా ప్రారంభంకాని పనులు


బస్తీలో తవ్వి వదిలేసిన రోడ్డు


రత్నానగర్‌లో రోడ్డు ఇలా...

నల్లకుంట: నల్లకుంట డివిజన్ పరిధిలోని రత్నానగర్‌లో గతేడాది అసెంబ్లీ ఎన్నికలకు ముందు డ్రైనేజీ, వాటర్ పైపుల నిర్మాణం కోసం జలమండలి అధికారులు అంతర్గత రోడ్లను తవ్విపోశారు. పైపులైన్ పనులు పూర్తయినప్పటికీ జీహెచ్‌ఎంసీ అధికారులు తవ్విపోసిన రోడ్లకు మరమ్మతులు చేపట్టలేదు.

సాక్షి కథనంతో నిధుల మంజూరు..

నెలలు గడుస్తున్నా.. సమస్య పరిష్కారం కాకపోవడంతో ఈ ఏడాది జనవరి రెండో వారంలో స్థానికులు సమస్యను సాక్షి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో జనవరి 17న 'తవ్వారు.. వదిలేశారు' పేరిట కథనాన్ని ప్రచురించింది. దీనికి స్పందించిన స్థానిక ఎమ్మెల్యే ఆ బస్తీలో పర్యటించి తవ్విపోసిన రోడ్ల స్థానంలో నూతనంగా సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఎమ్మెల్యే బడ్జెట్ నుంచి నిధులు కూడా మంజూరు చేయించారు. ఈ క్రమంలో జీహెచ్‌ఎంసీ రోడ్డు నిర్మాణ పనులను కాంట్రాక్టర్‌కు అప్పగించింది. దీంతో ఫిబ్రవరి 12న సదరు కాంట్రాక్ట్ అక్కడి సీసీ రోడ్డు నిర్మాణం కోసం వీధులను తవ్వి పోయించారు. రోడ్డును తవ్వి పోయించి నేటికి నెల రోజులు గడిచినా రోడ్డు నిర్మాణ పనులు అడుగు ముందుకు సాగలేదు.

తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు..

తవ్వి పోసిన రోడ్డుతో బస్తీలోని వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు వాపోతున్నారు. సీసీరోడ్డు పనులు వెంటనే పూర్తి చేయించాలని జీహెచ్‌ఎంసీ అధికారులు, కాంట్రాక్టర్‌ను కోరినప్పటికీ రోడ్డు నిర్మాణ పనులు మాత్రం ప్రారంభించడం లేదని బస్తీవాసులు ఆరోపిస్తున్నారు.

ఎక్కడి వ్యర్థాలు అక్కడే..

కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం కోసం తవ్విపోసిన సిమెంట్ కాంక్రీట్ దిమ్మెలు, మట్టి వ్యర్థాలను అక్కడి నుంచి తొలగించకుండా అక్కడే కుప్పలుగా పోయించి చేతులు దులుపుకున్నాడని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు స్పందించి సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుతున్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం



బస్తీలో రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బడ్జెట్ నుంచి నిధులు మంజూరు చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అలసత్వం కారణంగా రోడ్డు నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించాలని పలుసార్లు కాంట్రాక్టర్‌ను అడిగినా కాలయాపన చేస్తున్నాడు. జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించాలి. లేదంటే భస్తీ వాసులతో కలిసి ధర్నా చేస్తాం.

– ఎంబీ.కిషోర్‌కుమార్, బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

వ్యర్థాలతో ఇబ్బందులు



రోడ్డు నిర్మాణానికి తవ్వి పోసిన కాంక్రీట్ సిమెంట్ దిమ్మెలు, మట్టిని అక్కడి నుంచి తొలగించకుండా అక్కడే కుప్పలుగా పోశారు. బస్తీలో ఇరుకు రోడ్ల పక్కనే వ్యర్థాల కుప్పలు ఉండటంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తరుచూ ప్రమాదాల భారినపడుతున్నారు.

– వినోద్, బస్తీవాసి

బస్తీలపై నిర్లక్ష్యం సరికాదు



జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులు పేదల బస్తీల్లోని సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రోడ్డు నిర్మాణం కోసం అంతర్గత రోడ్లను తవ్విపోసి నెల రోజులు గడిచినా.. కాంట్రాక్టర్ సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించకపోవడం ముమ్మాటికి జీహెచ్‌ఎంసీ అధికారుల పర్యవేక్షణ లోపమే కారణం. రోడ్డు పనులు చేపట్టేలా అధికారులు కాంట్రాక్టర్‌ను ఆదేశించాలి.

– జి. బాలేష్, బస్తీవాసి

ఏకలవ్య కార్పొరేషన్‌కు రూ. 500 కోట్లు కేటాయించాలి

కాచిగూడ: సామాజికంగా, రాజకీయంగా, అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న ఎరుకల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏకలవ్య కార్పొరేషన్‌ను ప్రకటించడం అభినందనీయమని ఎకలవ్య సంఘం చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. ఎకలవ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించినందున సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రూ. 500 కోట్లతో ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నేతలు కురాకుల కృష్ణ, బుడ్డ సత్యనారాయణ, బనాపురం రఘు, రాంపల్లి నర్సింహా, మల్లికార్జున్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పగిడి యాదగిరి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

కాచిగూడ: సీనియర్ కాంగ్రెస్ నేత, దళితరత్న పగిడి యాదగిరి విగ్రహాన్ని కృష్ణానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేయాలని పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు, అభిమానులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కృష్ణానగర్ బస్తీ అధ్యక్షుడిగా పగిడి యాదగిరి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. పగిడి యాదగిరి ప్రథమ వర్థంతిని గోల్నాక డివిజన్ కృష్ణానగర్‌లో ఈ నెల 14వ తేదీన గురువారం మధ్యాహ్నం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నేతలు, కుటుంబ సభ్యులు తెలిపారు.

బీసీ కులాల ఫెడరేషన్‌లకు అధిక నిధులు ఇవ్వాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా 16 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తున్నట్లుగా కేబినెట్ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అయితే బీసీ కులాల ఫెడరేషన్‌లకు అధిక నిధులు ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడాలని జాతీయ ఎంబీసీ సంఘాల సమితి జాతీయ కన్వీనర్ కొండూరి సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఫెడరేషన్‌లకు వెంటనే పాలక వర్గాన్ని నియమించాలని కోరారు. రాష్ట్రంలోని బీసీ కుల వృత్తుల కార్పొరేషన్‌లు, ఈబీసీల అభివృద్ధికై ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చొరవ తీసుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

చేనేత కళాకారుల సంక్షేమానికి నిధులివ్వాలి

కాచిగూడ: చేనేత వృత్తి కళాకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం బడ్జెట్‌లో రూ. 2500 కోట్లు కేటాయించాలని అఖిల భారత పద్మశాలీ సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నారాయణగూడ పద్మశాలీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కులాన్ని యూనిట్‌గా తీసుకొని పద్మశాలీ కార్పొరేషన్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు


ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు కేక్ తినిపిస్తున్న ముఠా నరేష్


పేదలకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను గాంధీనగర్ డివిజన్‌లోని సహారా బేకరీ ఎదురుగా మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ కేక్ కట్ చేసి సందడి చేశారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు ముడారపు రాకేష్‌కుమార్, సీనియర్ నాయకులు ముఠా నరేష్, ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్, ఆకుల శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, మాచర్ల పద్మజ, పాశం రవి పాల్గొన్నారు.

ముషీరాబాద్ చౌరస్తాలో...

ముషీరాబాద్: తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కె.కవిత జన్మదిన వేడుకలు బుధవారం ముషీరాబాద్ చౌరస్తాలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ ప్రజలను పండ్లు పంపిణీ చేసి కేక్‌ను కట్ చేశారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు శివముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొండా శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్, ఉమామహేశ్వరి, మేరీ, పూస గోరఖ్‌నాథ్, శోభ తదితరులు పాల్గొన్నారు.

మాల, మాదిగ ఉపకులాలకు కార్పొరేషన్ల ఏర్పాటు భేష్


అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రీనివాస్‌మాదిగ తదితరులు

కవాడిగూడ: మాల, మాదిగ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పేర్కొన్నారు. బుధవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కేవలం నియోజకవర్గంలో వంద మంది వారి అనుచరులకే దళిత బంధు ప్రకటించి యావత్ దళిత సమాజాన్ని మోసం చేశామని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులను కూడా ఇతర పథకాలకు దారి మళ్లించి దళితులకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించి అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా దళితులకు ఇస్తామన్న 12 లక్షల హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ, జాతీయ అధ్యక్షుడు వేముల బలరాంమాదిగ, గౌరవ అధ్యక్షుడు సాయినాథ్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి పి.కృష్ణమాదిగ, నగర అధ్యక్షుడు కొమ్ముకృష్ణ మాదిగ, వై.వెంకట రమణ మాదిగ, వెంకటేష్ మాదిగ, రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్ల జయంతిని అధికారికంగా నిర్వహించాలి

రావులపోలు నరేష్ ప్రజాపతి


మొల్ల విగ్రహం వాద్ద నివాళులర్పిస్తున్న రావులపోలు నరేష్ తదితరులు

కవాడిగూడ: తొలి కవయిత్రి అట్టుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీసీ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు రావులపోలు నరేష్ ప్రజాపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొల్ల 580వ జయంతిని పురస్కరించుకొని ట్యాంక్‌బండ్‌లోని ఆమె విగ్రహానికి బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేష్ ప్రజాపతి మాట్లాడుతూ... రామాయణాన్ని తెలుగులో రచించిన మొల్ల జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరం అన్నారు. రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షల మంది జనాభా కలిగిన కుమ్మరి సామాజిక వర్గానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్, బీసీ సంఘం నాయకులు బడే సాబ్, వెంకటేష్ ముదిరాజ్ వివిధ కులసంఘాల నాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు


మారుతీనగర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. బుధవారం గోల్నాక డివిజన్ మారుతీ నగర్ ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రోడ్ల వంటి సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి


సదస్సులో పాల్గొన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ హస్ర తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: విద్యార్థులు శాస్త్రీయ విద్యావిధానాన్ని పెంపొందించుకొని దేశ ఆర్థిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.బి.హస్ర సూచించారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలోని వృక్ష శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు న్యానో టెక్నాలజీ ఉపయోగాలపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ హస్ర మాట్లాడుతూ... వృక్ష శాస్త్రాన్ని అధ్యాయనం చేస్తున్న అధ్యాపకులు న్యానో టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కళాశాల డైరెక్టర్ రిషికాంత్, ప్రిన్సిపాల్ మట్టా శేఖర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలను మోసగిస్తున్న పార్టీలను ఓడించాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్‌గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బ్లూ ఇండియా పార్టీ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ లోగోను ఆవిష్కరించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి భూపాల్, కోశాధికారి భోంపల్లి మధు, ఉపాధ్యక్షులు షేక్ అమానుద్దీన్, సుంకర్ లింగారెడ్డి, కార్యదర్శులు రాకేష్‌నాయక్, శ్రీలత, విఠల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కాచిగూడ: సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రి వర్గ సమావేశంలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలుపడం పట్ల తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్ రావు హర్షం వ్యక్తం చేశారు. కాచిగూడలోని మున్నూరుకాపు భవన్, మహాసభ కార్యాలయంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ టపాసులు పేల్చి స్వీట్స్ పంపిణీ చేశారు. రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మహాసభ ప్రతినిధులు పలుగుల శ్రీనివాస్, కాటం సునిల్, మణికొండ రమేష్, కొంతం సురేష్‌బాబు, వేణుగోపాల్, ఎనుగుల మాణిక్ ప్రభు, కట్టెల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక ఓటరు జాబితాకు కృషి


వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశమైన ఏఆర్‌వో అపర్ణ

అంబర్‌పేట్: అంబర్‌పేట నియోజకవర్గంలో పారదర్శక ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలని ఏఆర్‌వో అపర్ణ రాజకీయ పార్టీల నేతలను కోరారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలిసి ఆమె సమావేశాన్ని నిర్వహించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల కోసం పోలింగ్ బూత్ స్థాయిలో ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఎంసీ మారుతీ దివాకర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్-2, 3, డీఎస్సీ ఉద్యోగాల సంఖ్యను పెంచాలని ధర్నా


ధర్నా చేస్తున్న నిరుద్యోగులు

చిక్కడపల్లి: గ్రూప్స్-2, 3, డీఎస్సీ ఉద్యోగాల సంఖ్యను పెంచి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ అభ్యర్థులు బుధవారం చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయం ఆవరణలో ధర్నా చేశారు. నిరసనలో పాల్గొన్న అభ్యర్థి జనార్దన్ తదితరులు మాట్లాడుతూ... డీఎస్సీ ద్వారా 20 వేల పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వం నిరుద్యోగులతో వెంటనే చర్చలు జరుపాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగాలు భర్తీ చేస్తామని నమ్మించి మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌తోనే ఉద్యోగాలను భర్తీ చేయడం సరికాదన్నారు. నిరుద్యోగాలతో చర్చించి ఖాళీలను భర్తీ చేయాలన్నారు. నిరసనకు కాంగ్రెస్‌పార్టీ నేత బక్క జడ్సన్ మద్దతు తెలిపారు. నిరుద్యోగులు క్రాంతి, సల్మాన్, సింధు, విజయ్ పాల్గొన్నారు.

భావకవిత్వ యుగకర్త రాయప్రోలు


పురస్కారాన్ని బహూకరిస్తున్న జొన్నవిత్తుల

చిక్కడపల్లి: రాయప్రోలు సుబ్బారావు భావకవిత్వ యుగకర్త అని సినీ గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు అన్నారు. బుధవారం రాత్రి వంశీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో భావకవితా పితామహుడు ఆచార్య రాయప్రోలు సుబ్బారావు జయంతిని నిర్వహించారు. రాయప్రోలు వంశీ జాతీయ సాహితీ జాతీయ జీవన సాఫల్య పురస్కార ప్రదానోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అవధాని పాలపర్తి శ్యామలానంద ప్రసాద్‌కు పురస్కారాన్ని ప్రదానం చేసి సన్మానించారు. తొలుత వై.ఎస్.రామకృష్ణ బృందం నిర్వహించిన దేశభక్తి గీత విభావరి ఆకట్టుకుంది. వంశీ రామరాజు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రముఖులు ఓలేటి పార్వతీశం, యాదగిరి, ప్రభాకర్‌రావు, మనోరమ, అపర్ణ, మహాలక్ష్మి, ఉష, సుమ, శైలజ తదితరులు పాల్గొన్నారు.